కార్లోకి మేక

జూడిత్



కార్లోకి మేక



జూడిత్





కార్లోకి మేక

చాలా రోజుల నుంచి కార్లో ఈ రోజు కోసం ఎదురు చూస్తు .

నాన్నతో కలిసి ఈ రోజు ఒక మేకను కొనటానికి వెళుతున్నాడు.

తొందర తొందరగా కార్లో నాస్తా తినేశాడు.

"మన మేక చాలా అందంగా ఉంటుంది," అతను అమ్మతో చెప్పాడు.



"దానికి నల్లటి చిన్న, చిన్న కాళ్లు ఉంటాయి, గుండ్రటి, పెద్ద కళ్లు ఉంటాయి, మెరిసే, మెత్తటి చర్మం ఉంటుంది."

"కార్లో, తొందరగా కానివ్వు," వాళ్ల అమ్మ పిలిచింది.

కార్లో వాళ్ల నాన్న అతని కోసం ఎదురుచూస్తున్నాడు.

"ఈ రోజు బజారులో చాలా మేకలు ఉంటాయి," అతను అన్నాడు.



"మనకి కావలసిన మేకను మనం ఎంచుకోవచ్చు."

పట్టణం చేరుకోటానికి వాళ్లు కొండ దిగుతున్నారు.

దారిలో కార్లోకి చాలామంది మిత్రులు కలిశారు.

"మేం ఒక మేకని కొనటానికి వెళుతున్నాం," కార్లో వాళ్లతో చెప్పాడు, "అన్నింటికంటే అందమైన మేక."

"నువ్వు కోరుకున్న లాంటి మేక దొరకాలని ఆశిస్తున్నాను," ఒక స్నేహితుడు చెప్పాడు.

"తప్పకుండా దొరుకుతుంది," అన్నాడు కార్లో.





బజారులో బాగా రద్దీగా ఉంది.

"మేకలోయ్, మేకలు, మేకలు,"

ఒక ముసలి వ్యక్తి అరుస్తున్నాడు.

"మేకను కొనటానికి వచ్చావా?" అతను కార్లోని అడిగాడు.

"అవును," కార్లో అన్నాడు.

“నీ దగ్గర ఉన్న వాటిల్లో మంచి మేకను చూపించు.”

ఆ వ్యక్తి ఒక మంచి మేకను చూపించాడు.

దాని చర్మం మెత్తగా, మెరుస్తూ ఉంది.

కాళ్లు నల్లగా ఉన్నాయి, కళ్లు పెద్ద పెద్దగా ఉన్నాయి.

“నాన్నా,” కార్లో అన్నాడు, “మనం ఈ మేకను కొందాం. ఇంత అందమైన మేకను నేను ఇప్పటివరకు చూడలేదు.”

“దీని వెల ఎంత?” ముసలి వ్యక్తిని కార్లో అడిగాడు.



అతను మేక ధర చెప్పేటప్పటికి కార్లో వాళ్ల నాన్న నిరాశ పడిపోయాడు. "మన వద్ద అంత డబ్బు లేదు."

కార్లో, వాళ్ల నాన్న అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు.

"ఆగండి! ఆగండి!" అతను పిలిచాడు. "మీ వద్ద ఎం డబ్బు ఉంది?"

తమ దగ్గర ఉన్న డబ్బుని కార్లో వాళ్ల నాన్న అతనికి చూపించాడు.

"మీకు చూపించని మరొక మేక నా దగ్గర ఉంది," ముసలి వ్యక్తి అన్నాడు. "అది చిన్నగా, బక్కగా ఉండటంతో ఎవరూ దానిని తీసుకోవటం లేదు.



మీ దగ్గర ఉన్న డబ్బుతో దానిని కొనుక్కోవచ్చు."

"దానిని మాకు చూపించండి," అడిగాడు కార్లో.

వాళ్లకి ముసలి వ్యక్తి ఒక మేకను చూపించాడు.

అది కార్లో దగ్గరకి వచ్చింది.

అది కార్లోని చూసి అతని చేతిని నాకింది.

“దీని మొహం చాలా ఉదాసీనంగా ఉంది!” అన్నాడు కార్లో. “ఇది అందంగా లేదు, కానీ నేనంటే ఇష్ట పడుతోంది.”

“దీనిని మనం కొనుక్కుందాం,” కార్లో వాళ్ల నాన్న అన్నాడు.





“రా, బుజ్జి మేకా,” కార్లో అన్నా . “నువ్వు ఒక మంచి ఇంటికి వెళుతునా .”

“ఈ పిచ్చి మేక నీకు ఎక్కడ దొరికింది, కార్లో,” అతని స్నేహితుడు పెద్రో అడిగాడు.



కార్లో, వాళ్ల నాన్న వెనక టీనా మెల్లగా నడుస్తోంది.

“నాన్నా,” కార్లో చెపుతున్నాడు. “టీనా ఇప్పుడు ఉదాసీనంగా లేదు. దానిని మనం బాగా చూసుకుంటామని దానికి తెలిసినట్టుంది.”


“ఇది పిచ్చిది కాదు,” కార్లో అన్నాడు, “ఇది చాలా అందమైనది!”

“దీనిని ఏ పేరుతో పిలుస్తావు?” మరొక మిత్రుడు అడిగాడు.

“దీనిని టీనా అని పిలుస్తాను,” కార్లో బదులు ఇచ్చాడు.







ఆ రాత్రి, టీనా కోసమని కార్లో ఒక బండి చేశాడు.

“మన పనిలో ఇది సహాయం చేస్తుంది,” నాన్నతో చెప్పాడు కార్లో.

“రేపు బజారులో ఎనిమిది ఉల్లిపాయల సంచులు అమ్మాలి. వీటిని బండిలో వేస్తే టీనా వాటిని తీసుకుని వెళ్లగలుగుతుంది. మీరు బజారు వెళ్లవలిసిన పని లేదు.”

మరునాడు ఉదయం ఉల్లిపాయల సంచులను బండిలోకి ఎక్కించారు.

బండిని టీనా లాక్కుని వెళ్లసాగింది.

“వెళ్లొస్తాం,” అన్నాడు కార్లో.

కొండ కిందికి దారిలో టీనా మెల్లగా నడవసాగింది. దాని వెనక బండి కుదుపులకు లోనౌతోంది.

బజారుకి చేరుకున్న తరవాత బండిని ఆపి ఉంచటానికి కార్లో ఒక చోటు చూశాడు.

దాని పక్కనే టీనా వేచి ఉంది.

“ఉల్లిపాయలోయ్! ఉల్లిపాయలు!” అంటూ కార్లో అరవసాగాడు.

ఒక ఆమె ఆగి ఉల్లిపాయలను చూసింది.

“ఇవి నువ్వు పండించినవేనా?” ఆమె అడిగింది.







“అవును,” కార్లో చెప్పాడు.

ఆమె కొన్ని ఉల్లిపాయలు కొంది. డబ్బులను కార్లో ఒక సంచిలో పెట్టుకునా . తరవాత చాలామంది అతని దగ్గర ఉల్లిపాయలు కొన్నారు.

మధ్యాహ్నం అన్నం తిందామని కార్లో అమ్మకాలు కాసేపు ఆపాడు. అప్పుడు అతనికి కరచ్! కరచ్! కరచ్! అన్న శబ్దం వినిపించింది.

అతను వెనక్కి తిరిగి చూశాడు.

గడ్డితో చేసిన అతని టోపీని టీనా తింటోంది.

“అయ్యో, టీనా! నీకు ఆకలి వేసిందా,” అని అన్నాడు.

టీనా కోసం కార్లో కొన్ని క్యారెట్లు కొన్నాడు.

త్వరలోనే ఉల్లిపాయాలు అన్నీ అమ్ముడు పోయాయి.

"ఇంటికి వెళ్లే సమయం అయ్యింది," టీనాతో చెప్పాడు కార్లో.





చిన్న బండిని లాగుతూ టీనా ఇంటి దారి పట్టింది.

కొండ ఎక్కేసరికి కార్లోకి కొన్ని అందమైన పూలు కనిపించాయి.

"ఆగు, టీనా," అతను అన్నాడు. "అమ్మ కోసం కొన్ని పూలు కోసుకుని వస్తాను."

కొండ ఎక్కేసరికి కార్లోకి వాళ్ల నాన్న కనిపించాడు.

“నేను ఉల్లిపాయలు అన్నీ అమ్మేశాను,” కార్లో చెప్పాడు.

“భలే,” అన్నాడు నాన్న. “టీనా, నువ్వు చాలా మంచి పని చేశారు.”

పూలను అమ్మకి ఇచ్చాడు కార్లో.

అమ్మ ఎంతో సంతోషించింది.

“నీ టోపీ ఏమయ్యింది?” అమ్మ అడిగింది. “అది ఎక్కడ ఉంది?”



“టీనాకి ఆకలి వేసింది. నేను చూడనప్పుడు అది నా టోపీని తినేసింది,” కార్లో చెప్పాడు.

కార్లో వాళ్ల అమ్మ నవ్వింది.

“నేను నీ కోసం మరొక టోపీ చేస్తాను. మన దగ్గర గడ్డి చాలానే ఉంది,” అమ్మ చెప్పింది.



అన్నం తిన్న తరవాత మేకకి కూడా మేత వేశాడు కార్లో. అది చాలా ఆకలితో ఉంది.

“నువ్వు చాలా మంచి మేకవి, టీనా,” కార్లో చెప్పాడు. “నువ్వు మాతోపాటు ఉండటం నాకు సంతోషంగా ఉంది.”



“మే... మే...” అంటూ టీనా బదులు ఇచ్చింది.

“రేపు కలుద్దాం, బుజ్జి మేకా,” అన్నాడు కార్లో.

ఒక రోజు, సాయంత్రం అయ్యేసరికి కార్లోకి టీనా కనపడ లేదు.

అతను ఇంటి చుట్టుపక్కల పొలాలన్నీ చూశాడు.

టీనా అని పిలుస్తూ అంతటా తిరిగాడు.

కానీ టీనా రాలేదు.



"టీనా తప్పిపోయిందని నాకు అనిపిస్తోంది," అన్నాడు కార్లో.

"అది తిరిగి వస్తుంది," అన్నాడు కార్లో వాళ్ల నాన్న. "అది ఎంతో దూరం వెళ్లి ఉండదు."

"టీనా పడుకోటానికి దానికి ఈపాటికి మంచి చోటే దొరికి ఉంటుంది," టీనా వాళ్ల అమ్మ అంది.

తెల్లవారిన తరవాత టీనా కోసం కార్లో మళ్లీ వెతికాడు. కానీ, అతనికి అది ఎక్కడా కనపడలేదు.

"బహుశా అది కొండ దిగి పట్టణం లోని బజారుకి వెళ్లి ఉంటుంది," అన్నాడు కార్లో వాళ్ల నాన్న.



“నువ్వు బజారుకి వెళ్లి వెదుకు.”

“అలాగే చేస్తాను,” అన్నాడు కార్లో.

అతను తొందరగా కొండ దిగి పట్టణం వెళ్లాడు. కనపడిన వాళ్లకి తన మేక గుర్తులు చెప్పి, దానిని చూశారా అని అడిగాడు.


అయితే ఎవరూ అతని మేకను చూడలేదు.

నిరాశతో ఇంటికి తిరిగి వచ్చా   కార్లో.

ఆ రాత్రి కార్లో పక్క మీద పడుకుని ఉన్నప్పుడు టీనా అరిచినట్టుగా అతనికి అనిపించింది.

“మే... మే...”

కార్లో వెంటనే లేచి ఇంటి బయటకు వచ్చాడు.



మళ్లీ టీనా అరుపు వినిపించినట్టు అతనికి అనిపించింది.

"మే... మే..."

"అది టీనా అరుపు!" నాన్నని నిద్ర లేపి అతనితో కార్లోస్ చెప్పాడు.

"టీనా అరుపు నాకు వినిపించింది. అది కొండ మీద పైన ఎక్కడో ఉంది."

"నేను లాంతరు తీసుకుని వస్తాను," అతని నాన్న అన్నాడు.

కార్లో, నాన్న కొండ మీదకి ఎక్కసాగారు.



కొండపైన చాలా చలిగా ఉంది. మబ్బులు కమ్ముకోవటంతో ఆకాశంలో చంద్రుడు కనిపించటం లేదు. లాంతరు వెలుగులో దారి కనపడుతోంది.

"టీనా! టీనా! ఎక్కడ ఉన్నావు?" కార్లో పిలుస్తూ ఉన్నాడు.

చివరికి దాని అరుపు వినిపించసాగింది.

"మే... మే..."

ఉన్నట్టుండి కార్లో ఆగిపోయాడు.

ఎత్తుగా పెరిగిన గడ్డిలో అతనికి టీనా కనిపించింది. లాంతరు వెలుగులో టీనా తోపాటు ఒక మేక పిల్ల కూడా కనపడింది.

"చూడండి, నాన్నా!" లోగొంతులో కార్లో చెప్పాడు. "టీనా తోపాటు ఒక అందమైన మేక పిల్ల కూడా ఉంది.





లాంతరుని కార్లో తీసుకున్నాడు.

వాళ్ల వెనకాలే టీనా వచ్చింది.

ఇంటి బయట నిలబడి కార్లో వాళ్ల అమ్మ ఎదురు చూస్తూ ఉంది.

"మేక పిల్ల చాలా అందంగా ఉంది," కార్లో వాళ్ల అమ్మ అంది.

"దీని చర్మం మెత్తగా, మెరుస్తూ ఉంది."

మేక పిల్లని కార్లో వాళ్ల నాన్న చేతులలోకి తీసుకున్నాడు.



కొంచెం ఎండు గడ్డిని తీసుకుని వచ్చి, టీనా, దాని పిల్ల పడుకోటానికి కార్లో వాళ్ల అమ్మ పక్క తయారు చేసింది.

"ఇప్పుడు నువ్వూ, నీ పిల్లా క్షేమంగా ఉన్నారు, టీనా!" లోగొంతులో అమ్మ అంది.

"మే... మే..." అంది టీనా.



కొన్ని రోజుల తరవాత, "టీనాతో బజారు వెళ్లవలసిన సమయం వచ్చింది. అమ్మటానికి ఉల్లిపాయల సంచులు చాలా ఉన్నాయి," అన్నాడు కార్లో వాళ్ల నాన్న.

ఆ సంచులను బండిలో వేశాడు కార్లో.

టీనాని బండికి కట్టి అతను బజారుకి బయలుదేరాడు.

మేక పిల్ల కూడా వాళ్ల తతోపాటే రాసాగింది.

కొంత దూరం వెళ్లారో, లేదో, "కార్లో!" అంటూ పెడ్రో పిలిచాడు

“ఈ అందమైన మేక పిల్ల నీకు ఎక్కడ దొరికింది?”

“ఇది టీనాకి పుట్టిన పిల్ల,” కార్లో బదులు ఇచ్చాడు. “ముద్దు చెయ్యటానికి ఇప్పుడు మా దగ్గర రెండు మేకలు ఉన్నా   !”



అయిపోయింది